# వి.యం.యస్. స్వాతి
# పెళ్ళికి ముందొకసారి

రెండు చేతులు ఎత్తి శివలింగానికి దణ్ణం పెట్టిందామె. కళ్ళు మూసుకొని ఏవో మంత్రాలు వల్లించింది. అదే పోజులో సాష్టాంగ పడింది.

అటే చూస్తున్న మూర్తికి భక్తిలో రక్తి అంటే ఇదే అనిపించింది. ఆమె, తను పరువంలోనే ఉన్నారు.

భగవంతుని సృష్టిలోనే ఉంది... స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణ!

అది దేవాలయమైతేనేం, మధుర పుణ్య నిలయమైతేనేం అందమైన స్త్రీగా కనిపిస్తే... మగవారికి కళ్ళల్లో ఆమె విరుపులు, మెరుపులు స్నాప్ తీసినట్లుగా ముద్రిత మనడము తప్పుగా భావిస్తే ఎలా?

అదంతా కోడె వయసు ప్రభావితం!

దేవుని సన్నిధిలో తన కాళ్ళు, మనస్సు తప్పు చేస్తున్నాయనుకోకుండా ఈ విధంగా తనను తాను సమర్థించుకున్నాడు మూర్తి.

చూపులు తిప్పుకొని దేవునిపైకే మనసు లగ్నం చేసినా ఆమె నిల్చొని చేతులెత్తినప్పుడు ఎద పొంగులు, సాష్టాంగ పడ్డంలో ఎత్తైన పిరుదులు కొట్టొచ్చినట్లుగా కనిపించసాగాయి.

ఇంక లాభంలేదు. చిత్తశుద్ధి లేని పూజలేని ఆలయం నుంచి బయటికి నడిచాడు మూర్తి.

చిత్రంగా అప్పుడే ఆమెకూడా వెనుక వస్తూండడం గమనించాడు ఎంత నిగ్రహించుకుందామనుకున్నా, సభ్యతకాదని తెలుస్తూన్నా చూపులు ఆమె వైపునుంచి మళ్ళితేనా?

దార్నెళ్తున్న ఓ రిక్షాలో ఎక్కి ... బ్రాండుగానే ఆమె జారుకోవడం జరిగిపోయింది. మూర్తి కొన్నాళ్ళుగా ... ఉన్నాడు.

ఆమెనేవాడూ చూసెరుగడు. కొందరు బాధల్లో ఉన్నప్పుడే దేవుని అండకు చేరుతారు. మొక్కుబడులు, వ్రతాలంటూ ఆయన్ని ఊదరగొట్టేస్తారు. వారి వారి అదృష్టానుసారం బాధలు వైదొలగ వచ్చు... ఇంకా నష్టంతో లేవలేనంతగా కూరుకు పోనూవచ్చు!

ఇలా అవసరార్థం అడపాదడపా ఆలయాన్ని దర్శించే వాళ్ళు కొందరుంటే, బ్రతికి నన్నాళ్ళు దేవుణ్ణే స్మరించే వారు కొందరుంటారు. ఏదేమైనా ఈ జగమే వింతమయం...

ఈవిడ పచ్చి కొబ్బరంటి వయసులో ఉంది. చక్కని భర్త కావాలనో, పరీక్షలేమైనా రాసుంటే గట్టెక్కాలనో, మరింక దేనికోసమో ఈ తాప త్రయం... ఇంటికి చేరి స్నానం, పానం పూర్తయి అలవాటు ప్రకారం కాసేపు పత్రికా పఠనం తర్వాత పక్కపైకి చేరినా ఆమె ఆపాద మస్తకాన్ని మరువలేకపోయాడు మూర్తి. తన ముందే ఆమెనిలబడ్డట్లు, ఆమె యవ్వన సంపదలు 70 ఎమ్.ఎమ్‌లో కనిపిస్తున్నట్లు, తను ధైర్యం చేసి ఆమెను పట్టుకోబోతున్నట్లు తన కేసి ఆమె కాలేసేలా కళ్ళెర్ర చేస్తూ న్నట్లు!

తెల్లవార్లూ ఇదే ఆలోచన.

తీయదనం... రంపపు కోత...

నవ్వు... ఏడుపు...

పిచ్చివాడికీ పరస్త్రీపై మోజు పడ్డ మగాడికీ మధ్య అట్టే తేడా లేదు.

డీలాగా మర్నాడు ఆఫీసుకు చేరుకున్నాడు మూర్తి.

అరె!

ఇది కలా? నిజమా?

తన కళ్ళెంట భ్రమ పడ్డంలేదు కదా?

నలిపి గిచ్చుకున్నాడు మూర్తి. అది నిజమేనన్నట్లు తేల్చుకొని సంభ్రమాశ్చర్యాలతో సీట్లో కెళ్ళి కూర్చున్నాడు.

టేబుల్ ముందు కూర్చున్న ఆమె కేసి, 'ఎస్ప్లీజ్?' అదో రకం గంభీరంతో అన్నాడు.

ఆమెనప్పుడే చూస్తున్నట్లుగా, చూపులో... మాటలో పొలైట్‌నెస్ ఉట్టిపడ్తున్న అతన్ని చూస్తూనే ఆమెకూడా ఆశ్చర్యపోయింది. ఓస్! నిన్నటి రోజు శివాలయంలో వెర్రి వెంగళప్పలా నాకేసి కళ్ళప్పగించిన బాపతే... ఫేస్ ఈజ్ ఇండెక్స్ ఆఫ్ ది మైండ్ అన్నట్లు ఈ ఫికిల్ మైండెడ్ క్లార్క్‌ను జయించడం అట్టే కష్ట సాధ్యం కాదు...' అనుకుంటూ ధీమాగా సర్దుకు కూర్చుంది.

అంతలోనే కాస్త ముందుకు ఒంగింది తనొచ్చిన పని చెప్పేందుకు.

అతను సాంతం విన్నాడు.

చివర్న నాలుక చప్పరించాడు. 'మీరు ఈ విషయంగా డైరెక్ట్‌గా ఆఫీసర్‌ని కలిస్తే ఎఫెక్టివ్‌గా ఉండొచ్చు! డెసిషన్ అతన్నుంచే అందాలి నాకు. ఆపైనే ఫైల్ పుటప్ తదితర ఫార్మాలిటీస్...'

'మిమ్మల్ని కలిస్తే పనయి పోతుందని తెలిసిన వారన్నారు. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్ చెప్తే కావలసిన సాయం మీరే చేయగలరని ఎంతో ఆశపడి వచ్చాను. మీ ఆఫీసర్‌ని కలవలేక కాదు. అతనదో టైపనీ వినబట్టే నా జంకంతా...''

అబ్బ ఏం పలుకులవి?

సనసన్నగా...

మాట్లాడుతున్నప్పుడు ఆ పెదాల విరుపు, కళ్ళార్పడం, బుగ్గల్లో సొట్ట... ఆహా! వయస్సు పద్దెనిమిది దాటనట్లే...

చిన్న సాయంత్రం నుంచీ తను గారెల బుట్టలోనే పడ్తున్నాడు. హౌ లక్కీ... ఆమె రోహిణి అనేకదూ ముందు పేరు చెప్పే తర్వాతి సైనం చిలక పలుకుల్లా పల్లించింది. ఆమె చెప్తున్నట్లు ఆఫీసర్ దుశ్శాసన అంశ కలవాడు. ఆడవాళ్ళొస్తే పలువలు లేకుండా వాళ్ళు ఎదుటున్నట్లే భావించుకొని కళ్ళు విశాలం చేసి మరీ చూస్తుంటాడు. నెకలినవ్వొకటి. పదవైతే ఉందికానీ హుందాతనం మచ్చుకు లేదు.

ఈ ఆఫీసుతో సంబంధమున్న ప్రతిఒక్కరికి తెలుసు అతనెలాంటి గజ్జికుక్కో... సకల గుణాభిరాముడికి పేరే టీజీకి బ్రాస్నా—

వస్తుందని ఆనోటా ఈనోటా వినడమేకానీ అదొచ్చింది లేదు, వచ్చిందీ లేదు.

ఆడవారి విషయంలో అతనెంత దుర్బలుడో, తన ప్రమోషన్స్... ట్రాన్స్‌ఫర్‌లలో హై అఫీషియల్స్‌తో నక్కజిత్తుల డీలింగ్స్‌లో అంత ఘటికుడు, 'ఆఫ్‌కోర్స్! మీరు చెప్పేందీ కరెక్ట్...' మాటలు నాన్చాడు మూర్తి.

'ఏనీవే, మీరు అప్లికేషన్ రాసివ్వండి! నా శాయశక్తుల ప్రయత్నిస్తాను. మీరు ఎల్లుండి శుక్రవారం రండి. లేటెస్ట్ డెవలప్‌మెంట్ చెప్తాను... 'థాంక్ యు వెరీ మచ్...' అంటూ అతను కోరినట్లే అప్లికేషన్ రాసిచ్చి ఇక వెళ్ళడాని కన్నట్లు రోహిణి కుర్చీలోంచి లేస్తూ...

'సాయంత్రం మీరు శివాలయాని కొస్తారా?' అంది అతనికేసి కవ్వింతతో కూడిన చూపుతో.

'రోజూ ఆయన్ని దర్శించుకోనిదే నేను నిద్రపోనండీ!' హుషారుగా జవాబిచ్చాడు మూర్తి.

'దెన్ ఓకే! సాయంత్రం కలుద్దాం అక్కడ...'

'ఎర్రటి దానిని చూడ బ్రహ్మకైన పుట్టు రిమ్మతెగులు' అన్నారు పెద్దలు. ఇంక తన బోటి అల్ప జీవి సంగతి చెప్పాల్నా?

ఆమె వెళ్తున్న దిక్కుకేసి చూస్తూ 'ప్చ్! ప్చ్! ప్చ్!' మనసులోనే గాలిముద్దులు విసిరాడు మూర్తి.

ఆమె వెనుదిరిగి తన ముద్దులకు ప్రతిగా కన్నుగీటు తున్నట్లుగా ఊహించుకోవడంతో పరాకుగా అప్పుడే ముట్టించిన సిగరెట్‌కి నిప్పున్న వైపే నోట్లో ఉంచుకొన్నాడు.


నిప్పునైజమేమిటి... కాలడం!

'ఓ!' పెదవికాలి బాధగా మూలిగాడు.

పక్క సీటు వర్మ నవ్వేశాడు 'స్వీట్ సిక్స్ టీన్ కేస్ తగిలిందే అనుకో... మరీ అంతలా ఇమ్మర్స్ అయిపోతే ఎలారా? ఒకటి, రెండ్రోజు ల్లోనే తేలుస్తానంటున్నావ్, పిచ్చికన్నా! ఇంకో పది రోజులు పొడిగించు! ఈ లోపల శివాలయంలో పరిచయాన్ని వృద్ధి చేసుకో... మనసుంటే మార్గాలుంటాయనీ గుంట చూడబోతే పసందుగా ఉంది. ఇదే తగిన అదను...'

'నీ చెవి ఇటేపారేశావా మేం మాట్లాడు కుంటుంటే, వెరీ బ్యాడ్‌హ్యాబిట్! నీ కస్టమర్స్ జోలికి నేనొస్తానా...' ముఖం చిట్లించాడు మూర్తి.

అబ్బో! పొడుచుకొస్తుందే కోపం. నీదైన విషయాల్లో అది ఆడది కానీ, మనీకానీ జోక్యం చేసుకోన్లేరా! అంత స్నేహ ద్రోహిని కాను. నన్ను [illegible] చేసుకోకు! క్లోజ్ ఫ్రెండ్‌వని ఫలోక్తిగా మాట్లాడ్తుంటే కయ్యిమంటావేంరా...'



ఆ వచ్చివెళ్ళిన నిగ నిగల రోహిణి ధోరణి, ఈ మగవాళ్ళ మాటలు సాంతం ఆలకిస్తోన్న నళిని పెదవికొరుక్కుంది కసిగా. అదే ఆఫీసులో ఆమె స్టెనో.

ఆ సాయంత్రం ఆఫీసయ్యాక బస్టాప్‌లో మూర్తి పక్కకు చేరింది. ఇంటికెళ్ళి స్నాన పానాలయ్యాక నేరుగా శివాలయానికేగా ని షెడ్యూల్! అక్కడ ఎదురుగా చూసే చిన్నది నీ కౌగిలి లోకి రావాలంటే ఈ రాత్రికి నువ్వు నా కౌగిలిలోకి రావాలి! లేకుంటే తెలుసుగా నాశక్తి! ఆఫీసర్‌తో ఆ పిల్లను గూర్చి నీ డీలింగ్ ఓ.కే. కావాలంటే ఇంతకు మించి మార్గంలేదు. ఆలోచించుకో! 'బ్రహ్మాస్త్రా వదిలింది. వెర్రి ముఖం వేశాడు మూర్తి.

అతనికి తెలుసు... ఆమె తనపై మోజుతో ఉందనీ, ఆఫీసుకు ఆ సమయాన్ని పంచు తోందనీ, సెక్స్ అంటే పడి ఛస్తుందనీ...

ఆమె బెదిరించినట్లు తనీవేళ ఆమెతో పడు కోకుంటే బందరులడ్డూ లాంటి రోహిణి పొందును చే జేతులారా జార్చుకొన్నట్లే!

ఒక లాభానికి ఒక నష్టం. ఎక్కడైనా తప్పదు...

ఇది నష్టమని ఎందుకనుకోవాలి?

ఈ నళిని ద్వారా సెక్స్‌లో మెలకువలు నేర్చుకొని రోహిణి తనను జన్మలో మరువలేనంతగా అలరించాలి... ఎస్!

ఇదీ ఒకందుకు మంచిదే...

టౌన్ సర్వీస్ బస్ అల్లంత దూరాన వస్తూండగా, తవో! నవ్వుతూ చూశాడు నళిని కేసి.

ఆ రాత్రి తన మంచి ఆమెకు కావాల్సింది ఇచ్చి ప్రతిఫలంగా ఆమె సాయంతో రోహిణి పని తేలిగ్గా చేసి పెట్ట గలిగాడు.

'మీకెలా కృతజ్ఞతలు చెప్పుకోవాల్నో నాకర్థం కావడం లేదు!' మనస్ఫూర్తిగా అన్నది రోహిణి.

'టూ బీ ఫ్రాంక్‌గా మాట్లాడ్తే నా గదికొస్తే మీ ఋణం తీరిపోగలదు...' ఆమె కళ్ళల్లోకి సూటిగా చూశాడు మూర్తి.

'నన్ను పెళ్ళాడ్తానంటేనే మీ ప్రపోజ్‌లో ఒప్పుకుంటాను. ఎటూ ఆలయంలోనే ఉన్నాం కాబట్టి ఆ శివుని సాక్షిగా చెప్పండి. నాకు ద్రోహం చేయరని...' ఆనందతో మూర్తికి నోట మాట రాలేదు.

'పెళ్ళనగానే స్తబ్దయ్యారు! అంటే నాతో కులాసాకే కానీ జీవితం పంచుకోరా?' సీరియస్‌గా చూసింది రోహిణి.

'నోనో! నా ఉద్దేశ్యం అది కాదు. ఒకవేళ మీ పెద్దలు ఒప్పుకోకుంటే'

'లేచి పోదాం!' ఆమె కళ్ళల్లో కనిపిస్తున్న స్థిరత్వానికి ముగ్ధుడయ్యాడు మూర్తి.

ఒక్కో జంటను ఆ పరమాత్మ ఒక్కో విధంగా కలుపుతుంటాడు. ఏదేమైనా పెళ్ళికి ముందు ఇలా స్వీట్ నైట్ అందుబాటులోకి రావడం ఎందరికి సుసాధ్యం... ఆ పరంగా తనెంతో అదృష్టవంతుడు! □□